# ఆదిలాబాద్-మంచిర్యాల సూర్య



www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 13 జనవరి 2025 , పేజీలు 04


## క్షణాల్లో వాలుతాం.... క్షణికావేశాలు ఆపుతాం

### - నిర్మల్ పోలీస్...... మీ పోలీస్

### - 100 కాల్‌తో నిండు ప్రాణాన్ని కాపాడిన నిర్మల్ పోలీసులు



**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

ఒక వివాహిత స్త్రీ కుటుంబ కలహాలతో బాధపడుతూ ఆదివారం ఉదయం కంచెర చెరువు వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా నిర్మల్ పట్టణ బ్లూ కోర్ట్ సిబ్బంది అయినా పిసి ఎన్ గణేష్ మరియు తిలక్‌లు 100 డైల్ కాల్‌తో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వివాహిత స్త్రీని ఆత్మహత్య చేసుకోకుండా ఆపడం జరిగింది. చివరకు ఆమెను వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఆమె కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ఆత్మహత్య జరగకుండా ఆపిన పోలీస్ సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ప్రశంసించారు.

### తాండూర్ మండలంలో

## గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్

**బెల్లంపల్లి ( తాండూర్ ), జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన తాండూర్ మండలంలోని రెచిని గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం



రెచిని గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు శనివారం కొమరంభీం జిల్లా ఈస్గాం నుంచి గంజాయిని కొని తెచ్చి రెచిని గ్రామంలో ఒకచోట ఉంచారు. ఆదివారం తెచ్చిన గంజాయిని పంచుకోవడానికి వెళ్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి పంచుకుంటున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి వ్యక్తులను పట్టుకున్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. పట్టుబడ్డ వారిలో రమణ, రాకేష్,నాగార్జున,శ్రీనివాసులు ఉన్నారు. వారి వద్ద నుండి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని తాండూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని నలుగురు వ్యక్తులను తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

### ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన

## భారత పౌరుడు స్వామి వివేకానంద





### - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానంద అని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మాట్లాడుతూ స్వామి వివేకానంద సన్మార్గాన్ని ఆచరించి ప్రజలకు, ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, హిందువుల ఔన్నత్యాన్ని వివరిస్తూ సర్వమత మహాసభలో తన ప్రసంగంతో భారతీయులను మేల్కొల్పారని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జాతీయ యువజన అవార్డు గ్రహీత టి. సత్తయ్యతో పాటు మార్వాడి యువ మంచ్, యువతరం, రక్త దాన స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లాలోని దాదాపు 20 స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వినోద్ చేస్తున్న అభివృద్ధి

## పనులను ఓర్వలేక అసత్య ఆరోపణలు

### - బహిరంగ చర్చకు సిద్ధమా..? - బెల్లంపల్లి బిఆర్ఎస్ మండల నాయకులకు బెల్లంపల్లి మండల కాంగ్రెస్ నాయకుల సవాల్

**బెల్లంపల్లి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు





స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను తప్పుదోవ పట్టించి మహిళా సమైఖ్య భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలకు కేటాయించిన నిధులను దారి మళ్లిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగతి సత్యనారాయణ ఆరోపించారు. బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ నాయకులను బద్నాం చేస్తున్నారని అన్నారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు చెప్పారు. 2023వ సంవత్సరంలో సమైఖ్య భవనాలకు, గ్రామపంచాయతీ కార్యాలయాలకు నిధులు మంజూరైన పనులు చేయకుండా బీఆర్ఎస్ నాయకులు కాలయాపన చేశారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా రూ 6 కోట్ల 27 లక్షల నిధులు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉండడంతో వాటిని గ్రామాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రహదారులు, డ్రైనేజీల నిర్మాణం కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలను అభివృద్ధి జరగడానికి జీర్ణించుకోలేక చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు నిధులను పెద్ద ఎత్తున స్వాహా చేశారని, దీనిపై ఆర్టిఏ ద్వారా వివరాలు సేకరిస్తే వారి అవినీతి వెలుగు చూస్తుందని అన్నారు. ( మిగితా... 2లో )

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్

**బోథ్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జాగృతి



గ్రామ అభివృద్ధి కమిటీ ఘన్ పూర్ వారు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఘన్ పూర్ ఉన్న మైదానంలో కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరచడానికి నాయకులు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడారు. రెండురోజుల పాటు జరిగే ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 30 టీంలు ఆడనున్నాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బద్దం పోత రెడ్డి,యువ నాయకుడు యండి సద్దాం నాయకులు బలరాం జాదవ్ అంకుష్ శ్రీధర్ ముండే సత్యనారాయణ నాయక్,బాబూరావు కొమ్రంభీమ్ యూత్ సేవాలల్ యూత్ క్రాంతి కిరణ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### .. 8 మందిపై కేసు నమోదు

**వాంకిడి జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**



వాంకిడి మండలంలోని కనర్గాం గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రశాంత్‌కు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడులో నలుగురు పట్టుబడగా మరో నలుగురు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన నలుగురిని అదుపులోకి తీసుకుని 8 మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4200 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎక్కడైనా పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సూర్య
సోమవారం 13 జనవరి 2025

## ఎమ్మెల్యే వినోద్ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక అసత్య ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే గడ్డం వినోద్ నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తమపై తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని చెప్పారు. నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల రవి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన బీఆర్ఎస్ నాయకుల హయాంలో మంజూరైన నిధులతో మహిళా సమైఖ్య భవనాలు, పంచాయతీ కార్యాలయాలు పూర్తి చేయలేదని ఆరోపించారు. మహిళలు ఏమాత్రం అధైర్యపడవద్దని, ఎమ్మెల్యే వినోద్ వాటికోసం ప్రతిపాదనలు పెట్టి నిధులు మంజూరు చేయిస్తారని చెప్పారు. మండలంలోని రవీంద్ర నగర్ రోడ్డు పూర్తి దశలో ఉందని, బుగ్గ దేవాలయం రోడ్డు పనులు కూడా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ 6 కోట్ల 27 లక్షల నిధులు వినియోగించక పోవడంతోనే వాటితో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేసే స్థాయి బెల్లంపల్లి మండల బీఆర్ఎస్ నాయకులకు ఎంత మాత్రం లేదని అన్నారు. చౌకబారు ఆరోపణలతో అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేయవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ముత్తె భూమన్న మాట్లాడుతూ బీ ఆర్ఎస్ నాయకులు సమైఖ్య భవనాలకు శంకుస్థాపనలు చేసి నిర్లక్ష్యంగా వదిలేశారని ఆరోపించారు. మహిళలు బీఆర్ఎస్ నాయకుల చుట్టూ తిరిగిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిలిచిపోయిన డిఎంఎఫ్టి నిధులను గ్రామీణ ప్రాంతాల రోడ్ల కోసం ప్రొసీడింగ్స్ తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ హయాంలో సంవత్సర కాలంలో చేసి ప్రజల ఆదరణ చురగొంటున్నమని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎక్కడైనా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల ముకుందం, దామోదర్ గౌడ్, చిలుముల శ్రీనివాస్, మొండి, బొలిశెట్టి సుధాకర్, డాకూరి సురేష్, బాకం అంజయ్యలు పాల్గొన్నారు.

## టీ.ఎన్.జి.ఓ కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు

**మంచిర్యాల టౌన్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఏరియాలోని టి.ఎన్జీవోస్ కాలనీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఒకటవ ఫెస్ ఏరియాలోని మహిళలకు,బాలికలకు ముగ్గుల పోటీలు ఘనంగా




నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్జీవోస్ సంఘం,హౌసింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, స్థానిక కౌన్సిలర్ సీపతి సుమతి మల్లేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలోని నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తే సమాజాన్ని గౌరవించినట్టు అని అన్నారు.మహిళలు అన్ని రంగాలు రాణించి మహిళా సాధికారత సాధించాలన్నారు.ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నందుకు అభినందించారు. పోటీలలో సీనియర్ విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచిన.డి సుమలత. టి రజిత. జీ.రవలిలకు. జూనియర్ విభాగంలో పీ. అక్షర, నవ్య, యుక్త,లకు బహుమతుల అందించి అభినందించారు.ఈ కార్యక్రమాన్ని కన్వీనర్గా సంఘ సేవకులు గుండేటి యోగేశ్వర్ విజయవంతంగా నిర్వహించారు. అతిథులుగా ఎన్జీవోస్ సంఘం,హౌసింగ్ సొసైటీ నాయకులు పొన్న మల్లయ్య,సీపతి,బాపు రావు,కేజీయా రాని, మోసిన్ అహ్మద్,మధుసూదన్ రెడ్డి,పదో వాడు నాయకులు కుందారపు రమేష్,పాల్గొన్నారు.న్యాయ నిర్ణీతలుగా ఏ.సునీత,బి.అరుణ,పి స్వప్న,పి.సత్యవతిలు వ్యవహరించారు.

## కన్నుగుట్ట గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని కన్నుగుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ నానమ్మ ఇటీవల స్వర్గస్తులైన విషయం ఆకుల



రాజేందర్ మాతృమూర్తి, బోథ్ మాజీ విడిసి చైర్మన్ గాజుల నందయ్య అల్లుడు ఈదపు రాములు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదంలో గాయపడ్డ గొల్ల ఉషన్న ని పలకరించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గ్రామంలో పలువురికి ఇటీవల తేనె టిగల దాడిలో గాయపడ్డ వారిని పలకరించారు.

### మార్గమధ్యలో యువకులను మహిళలను ముచటిస్తూ.

కన్నుగుట్ట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి పదార్థాలు చేస్తున్న వారిని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పలకరించారు. అదేవిధంగా అక్కడి వృద్దులను పలకరిస్తూ వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకుంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యువకులు క్రికెట్ ఆడడాన్ని గమనించిన ఎమ్మెల్యే యువకులతో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా యువకులు ఎమ్మెల్యేకు శాలువ కప్పి సన్మానించారు.

## కవ్వాల్ అడవుల్లో బర్డ్ వాక్ తరలివచ్చిన పక్షి ప్రేమికులు

**జన్నారం, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ అడవుల్లో ఆదివారం అటవీ అధికారులు బర్డ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్నారం రేంజ్ పరిధిలో గల బైసన్ కుంట వద్ద గల వాచ్ టవర్ వద్ద పక్షి ప్రేమికులు హంగామా చేశారు. తెలతెలవారకముందే అడవిలోకి అటవీ అధికారులు సమకూర్చిన సఫారీలలో హైదరాబాద్, మందమర్రి తదితర ప్రాంతాల నుంచి 15 మంది పక్షి ప్రేమికులు అధికారుల వద్ద శనివారం సాయంత్రం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అడవి అందాలను చూసి తెగ సంబరపడిపోయారు. చెంగుచెంగున ఎగురుతున్న రకరకాల పక్షులను పక్షి ప్రేమికులు తమ వెంట తెచ్చుకున్న కెమెరాల్లో బంధించుకున్నారు. పక్షి ప్రేమికులకు బోజన వసతితోపాటు అన్ని సౌకర్యాలను సమకూర్చారు. అడవిలో రెపరెపలాడే పక్షుల వివరాలు ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు వివరించారు.



నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే

# అభివృద్ధి పనులు రద్దయ్యాయి

**- ప్రభుత్వం పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు**

**- కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**

**బెల్లంపల్లి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**




గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాల వల్లే బెల్లంపల్లి మండలంలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు, మహిళా సమైక్య భవనాల పనులు రద్దయ్యాయని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ బత్తుల రవి లు మాట్లాడారు. 2022-23 సంవత్సరంలో డీఎంఎఫ్టీ నిధులతో గ్రామపంచాయతీ, మహిళా భవణాలు కాంగ్రెస్ ప్రభుత్వం వారి నిర్మాణానికి ఏడాది కాలం పాటు సమయం ఇచ్చినా అవి నిర్మించకపోవడంతో నిధులు లాప్స్ అవుతాయని భావించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సూచన మేరకు ఈ నిధులను బెల్లంపల్లి మండలంలో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం వెచ్చించడం జరిగిందని స్పష్టం చేశారు. అసలు విషయం తెలియని బిఆర్ఎస్ నాయకులు నిధులు మళ్ళించారని ఎమ్మెల్యే పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు అర్ధరహితమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముత్తె భూమన్న, బొలిశెట్టి సుధాకర్, వంగ రామన్న, డాకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఇచ్చోడ, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహిముద్ ఖాన్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు,కాంగ్రెస్



పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్తో కలిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.బ్లాక్ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన మహిముద్ ఖాన్ అకాల మరణం బాధాకరమని, వారు లేకపోవడం పార్టీకి తీరని లోటని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మార్కెట్ చైర్మన్ సత్యవతికోటెష్,మండల ప్రెసిడెంట్ ముస్కు నారాయణ రెడ్డి, సిరికొండ మండల ప్రెసిడెంట్ షేక్ ఇమామ్,రహిముద్దిన్, చంద్రయ్య,లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రదాన కార్యదర్శి నాగరాజు,బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పొతారెడ్డి, ఆసిఫుల్లా ఖాన్, ముస్తాఫా,ఛౌహన్ శేషురావ్,షాదుల్లా,ఇచ్చోడ యూత్ ప్రెసిడెంట్ క్రాంతి కిరణ్,టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్,సద్దాం,రెండ్ల రాజన్న,అలీం,ఫేరోజ్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద

## జయంతి వేడుకలు

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండలంలోని రుయ్యడి స్వామి వివేకానంద లైబ్రరీ యూత్ ఆధ్వర్యంలో , దేవాపూర్ గ్రామంలోని బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ తలమడుగు మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలులు ఘటిస్తూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీనివాస్,రేగుల మోహన్, పోతుగంటి అశోక్, నగేష్, రోహిత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ధనుంజయ్, సాంబశివు, చైతన్య, మహేందర్, నరేష్, ప్రవీణ్, కళ్యాణ్ సాయి, ,దేవాపూర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగ అవకాశాలు కల్పిన,నిరుద్యోగ నిర్మూలనే నా ప్రధాన ధ్యేయం

**- పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు**

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బి. ఎన్. రావు మాట్లాడుతూ కరీంనగర్,మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న,నన్ను ఆశీర్వాదించాలని కోరారు.తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని, యువత ఎలాంటి ఉపాధి అవకాశలు లేక తీవ్ర ఇబ్బంది కి గురవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లో భాగమైన నిరుద్యోగ భృతి ఇవ్వడం



పూర్తిగా విఫలం అయిందని అన్నారు.తెలంగాణ లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా అలసత్వం వహిస్తుంది అని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మధ్య అభివృద్ధి,జీవన ప్రమాణలలో తేడాలతో నిరుద్యోగానికి ప్రధాన కారణం అని అన్నారు.వివిధ రంగాలలో అవసరమైన ఆర్థిక పెట్టుబడలోపం,విద్యా విధానం,శిక్షణ, నైపుణ్యం,ఉద్యోగా సేవలలో మధ్య సమన్వయ లోపంతో నిరుద్యోగులు పెరగడానికి ప్రధాన కారణాలని వివరించారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, వ్యవసాయ ఉత్పత్తుల పెంచడం, సాంకేతిక నైపుణ్య శిక్షణ, పరిశ్రమిక రంగాన్ని బలోపేతం చేయడం, చిన్న, గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహల తో నిరుద్యోగ నిర్మలన సాధ్య పడుతుంది అని అన్నారు.గ్రాడ్యుయేట్ లు అలోచించి తనకు అవకాశం ఇస్తే నిరుద్యోగ నిర్మలనే ప్రధాన హామీగా ప్రకటించారు. పట్టభద్రలు ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కు చెందిన అడ్వకేట్ కర్ర లచ్చన,దోమటి అర్జున్,డాక్టర్లు, నాయకులు, పట్టభద్రుల, తదితరులు పాలుగోన్నారు.

**బాధ్యతతో**

# మరింత సేవ చేస్తా

**- సామజిక సేవ అవార్డు గ్రహీత లింగంపల్లి వెంకటేష్**

**లక్షెటిపేట. రూరల్ ,సూర్య మేజర్ న్యూస్**

సామజిక సేవా పురస్కారం రావడం అనందంగా ఉందని, మరింత బాధ్యతో సేవా చేస్తానని అవార్డు గ్రహీత లింగంపల్లి వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్లి వెంకటేష్ కు సామాజిక సేవ పురస్కార అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సత్యరాజ్ చేతులమీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇకముందు కూడా సామాజిక సేవలో పాల్గొని మంచి మంచి కార్యక్రమలు చేస్తానని అన్నారు. ఈ అవార్డు అందినచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



**సోన్‌లో మహిళలకు**

# ముగ్గుల పోటీలు



**సోన్,జనవరి12 సూర్య మేజర్ న్యూస్:**


సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో మండల కాంగ్రెస్ నాయకుడు అంబేద్కర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఇట్టి ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి హాజరయ్యారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు పోటీలలో పాల్గొనే తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ పోటీలను నిర్వహించిన అంబేద్కర్ ప్రసాద్ ను అభినందించారు. ప్రసాద్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. రంగురంగుల ముగ్గులు వేసి మొదటి బహుమతి పొందిన మహతికి 3000/- నగదును, మెమొంటోను అందజేశారు. రెండవ బహుమతి పొందిన పల్లి కొండ రాణి కి 2000/- ల నగదును, మూడవ బహుమతి పొందిన శ్రీనిజ కు 1000/-ల నగదును, మెమొంటోలను అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న మిగతా మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల మధుకర్ రెడ్డి, నిర్మల్ జిల్లా ట్రస్మ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మొహినుద్దీన్, రాజ నరసింహారెడ్డి, ఒడ్నాల రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ లింగన్న, కాంతయ్య, హైమద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన**

# మాజీ జెడ్పిటిసి సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం తాంద్ర. జి. గ్రామనికి చెందిన కొప్పుల కృష్ణవేణి హైదరాబాదులోని నిజమ్స్ హాస్పిటల్ లో అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొందుతుండగా సారంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి (ఎల్ ఓ సి) చెక్కు మూడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు బాధితురాలికి అందజేశారు. ఎల్ వో సి చెక్కు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్,కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ తాజా మాజీ సర్పంచ్ ఇప్ప రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుకర్, సూర్యం, రమేష్, గజానంద్ రావు పాల్గొన్నారు.



**స్వామి వివేకానంద జీవిత చరిత్రను**

# నేటి యువత స్పూర్తిగా తీసుకోవాలి

**- బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల టౌన్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణం కాలేజ్ రోడ్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ



మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ స్వామి వివేకానందని నేటి యువత స్పూర్తిగా తీసుకోవాలని,వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని, వారి అడుగు జాడల్లో నడవాలని రఘునాథ్ పిలుపునిచ్చారు.ప్రపంచ దేశాలు అని తిరిగి భారత దేశ చరిత్రను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద అని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్,రజనీష్ జైన్,పెద్దపల్లి పురుషోత్తం,తుల ఆంజనేయులు,జోగుల శ్రీదేవి,బియ్యాల సతీష్ రావు,బోయిని హరి కృష్ణ,వైద్య శ్రీధర్,జయరామ రావు,కంకణాల సతీష్,బుద్దారపు రాజమౌళి,కాశెట్టి నాగేశ్వర్ రావు,మెరెడికొండ శ్రీనివాస్,ఆవిడపు రాజబాబు,చిరంజీవి,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి, అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 మైదానం వద్ద గల



వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా యువతకు స్పూర్తి కలిగించిన వివేకానంద స్పూర్తిని ఆశయాలను రేపటి పౌరులు అందరూ అనుసరిస్తూ పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, బూత్ అధ్యక్షులు జంగంపల్లి సాగర్, పులి ప్రశాంత్, మాదాసు ప్రీతం, గౌస్ షేక్ బాబా, ఓం సాయి మరియు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే చేతుల మీదుగా**

## సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బోథ్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా తన నివాసంలో సూర్య దినపత్రిక నూతన (2025) క్యాలెండర్ ను ఆదివారం పత్రిక మిత్రులు కార్యాలయ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల సమస్యలపై గలం వినిపిస్తు, నిరంతరం ప్రజల పక్షాన నిలబడే పత్రిక సూర్య అని కొనియాడారు. మునుముందు కూడ ప్రజల పక్షాన నిలబడి ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, సూర్య దినపత్రిక రిపోర్టర్లు పాల్గొన్నారు.



## ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ప్రముఖ రచయిత, కవి అలిశెట్టి ప్రభాకర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రపంచ ఆదర్శమూర్తి వివేకానందుడు అని కవులు, రచయితలు పేర్కొన్నారు. ఇందులో కవులు, రచయితలు దామెర రాములు, నేరెళ్ల హనుమంతు, పత్తి శివప్రసాద్, దేవరావు డా. కృష్ణంరాజు పాల్గొన్నారు.

**సోన్‌లో...**

మండలంలోని పాక్ పట్ల గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుని మార్గంలో నడుచుకోవాలని, వివేకానందుడి సూక్తులు యువతకు దేశానికి ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి శాంతిఖని-2

## ఓసీపీని సింగరేణి రద్దు చేయాలి

**- భూగర్భ గనిని ప్రారంభించాలి - లాభాల కోసం**

**ప్రకృతిని విధ్వంసం చేస్తే తిరుగు బాటు తప్పదు - కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి హెచ్చరిక**

**బెల్లంపల్లి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థ ప్రారంభించ తలపెట్టిన శాంతిఖని-2 ఓ పెంకాస్ట్ ను రద్దు చేసి అక్కడే భూగర్భ గనిని పు:న ప్రారంభించాలని కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,టీఎస్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.మనిరాంసింగ్ లు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు టీ. శ్రీనివాస్ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీరటి రాజన్న, ఎస్టీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి అంబాల మహేందర్, మాజీ జెడ్పీటీసీ కారుకూరి రామచందర్ లు మాట్లాడుతూ లాభాల కోసం సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ లను ప్రారంభించి ప్రకృతి విధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ప్రజలను కూడగట్టి సింగరేణి సంస్థపై దండయాత్ర చేస్తామని హెచ్చరించారు. బెల్లంపల్లి ప్రాంతంలో అపార బొగ్గునిక్షేపాలు ఉన్నందున ఇక్కడ ప్రతిపాదించిన బెల్లంపల్లి శాఫ్ట్ బ్లాక్-1,2,3,4 భూగర్భ గనులను ప్రారంభించి వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈవిషయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సింగరేణి సీఅండ్ ఎండీ పై ఒత్తిడి తీసుకు రావాలని ఆయన కోరారు. ఇప్పటికే నాటి పాలకుల అసమర్థ విధానాల వల్ల నిర్వీర్యమైన బెల్లంపల్లిని బొందల గడ్డగా మారిస్తే ప్రజా ఉద్యమం చేసి సింగరేణి సంస్థ పై ప్రజల తిరుగు బాటు తప్పదని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, హెచ్చెఎమ్మెస్, సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గొగర్ల శంకర్, బుడిది రాజు, జంగెపల్లి రామస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ దామెర శ్రీనివాస్, సర్పంచ్ లు కార్నూరి వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కొమ్మెర లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాత జిజియ బాయ్ జయంతి వేడుకలు

**చింతలమానేపల్లి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రము లోని శివాజీ చౌరస్తా వద్ద ఆరె కులస్తుల అధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ మాతృ మూర్తి మాత జిజియబాయి 427 జయంతిని, అలాగే స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు, ప్రజా ప్రతినిధులు, కులస్తులు పాల్గొన్నారు.

### క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ

# అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకోవాలి

### -జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో స్నేహపూర్వక వాతావరణం లో పోలీసులు ప్రెస్ మధ్య క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించడం జరిగింది. మొదటగా ప్రింట్ మీడియా టీం,ఎలక్ట్రానిక్ మీడియా టీం మధ్య మ్యాచ్ నిర్వహించడం జరిగింది అనంతరం ప్రింట్ మీడియా టీంతో పోలీస్ టీం ఫైనల్ మ్యాచ్ ఆడి పోలీస్‌టీం విజేతగా నిలిచింది.జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివారం స్నేహపూర్వక వాతావరణంలో పోలీసులు ప్రెస్ మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరు కూడా క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని, ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని, నిజ జీవితంలో కూడా వీటిని ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని తెలియజేశారు. అనంతరం విజేతగా నిలిచిన టీం కి రన్నర్ టీం కి బహుమతులు అందజేయడం జరిగింది.

### నేటి తల్లులు రాజా మాత

## జిజాబాయి ధైర్యాన్ని అంది పుచ్చుకోవాలి

**వాంకిడి జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

నేటి ఆధునిక సమాజంలోని ప్రతి తల్లి అలనాటి రాజమాత,ఛత్రపతి శివాజీ తల్లి జిజ బాయి ధైర్యాన్ని అంది పుచ్చుకోవాలని ,తమ సంతానాన్ని శివాజీ లాగ తయారు చేయాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్,మండల బిఎస్ఐ అధ్యక్షులు జైరాం ఉప్రే లు అన్నారు.ఆదివారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన రాజమాత జిజ బాయి 427వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఆనాడు శివాజీ పుట్టిన తరువాత, శాహజీ భోస్లేను బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షాహి పూణేకు పంపాడు, దాని కారణంగా శివాజీని పెంచే బాధ్యత పూర్తిగా తల్లి జిజాబాయిపై పడింది.బీజాపూర్ సుల్తానులు, ఉత్తర భారత మొగలుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో జిజియా బాయిను భద్రంగా పూనా దగ్గరలో గల శివనేరి కోటలో ఉంచారు. ఈ శివనేరి కోట పర్వత శ్రేణుల మధ్య ,కొండల మధ్య, పొలాల మధ్య ఉన్న గ్రామీణ ప్రాంతంలో శివాజీ పెరిగాడు.రాజమాత జిజియా బాయి శివాజీకు చిన్నప్పటి నుండి వీరోచిత గాథలు చెప్పి కొడుకును వీరునిగా తీర్చిదిద్దేదనీ వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్,ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, దుర్గం శ్యామ్ రావు,సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, కొబ్రగడే విలాస్,నాయకులు రోషన్ ఉప్రే,దుర్గం సందీప్, రాంటెకె ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దీపక్ ముండే,నాగ్ సేన్ ఉప్రే, ప్రసాద్ ఉప్రే,దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్స్ అందజేసిన భీమిని ఎస్ ఐ ఎం విజయకుమార్

**భీమినీ,సూర్య మేజర్ న్యూస్ :**

భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గుడిపేట్ గ్రామంలో ఆదివారం ఎస్ ఐ విజయకుమార్ ,సిబ్బందితో కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం పోలీస్ మీకోసం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నగూడిపేట్ గ్రామ యువతకి వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు కమ్యూనిటీపోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని, భవిష్యత్తులో క్రీడలతో స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగాలకు అవకాశం ఉంటుందనీ చిన్నప్పటి నుండి క్రీడల పట్ల అవగాహనా కలిగి ఉండాలనీ, దీనితో ఆరోగ్యంగా ఉండి ఉన్నత లక్ష్యాలు సాధిస్తారనీ, పోలీస్ యువతకు ఎల్లవేళలా సహకరిస్తామని యువతను ,ప్రోత్సహించడంలో పోలీస్ ముఖ్య పాత్ర వహిస్తామన్నారు. యువవత గంజాయి, జూదం మద్యపానం వంటి చెడు అలవాట్లకు , ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి, మీ గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. అసాంఘిక శక్తుల గురించిన ఎటువంటి సమాచారమైనా పోలీసులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి అవార్డును అందుకున్న చిత్రకారుడు సాజిద్

**కడెం,జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

చిన్నప్పటినుండి అలవాటును ఆసక్తిగా మలచుకున్నాడు. తన దగ్గరి బంధువులు బొమ్మలు గిస్తుంటే చూసి కొన్ని మెలకువలు నేర్చుకుని , నేటి వరకు ఎన్నో మంచి మంచి చిత్రాలు గీసి ప్రజలు మన్ననలు పొందాడు. అదే విధంగా ఎంతో మంది రాజకీయ నాయకుల, అధికారుల చిత్రాలను గీసి ప్రశంసలు పొందాడు. అనంతరం కాలక్రమేణా ఎన్నో అవార్డులు అందుకుని తన గ్రామానికి , కుటుంబానికి తన ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చాడు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఎలగడప గ్రామానికి చెందిన అబ్దుల్ సాజిద్ ఓ వైపు చదువుకుంటునే మంచి మంచి చిత్రలను గీస్తూ అందరినీ ఆకట్టుకునేలా, ఆలోచింపజేసేలా చేస్తున్నాడు. ఇప్పటి వరకు ఎన్నో అవార్డులు ఆయన సొంతం.అయితే ఇప్పుడు ఆయనను మరో అవార్డ పలకరించింది. జాతీయ స్థాయిలో తన చిత్రాలతో చిత్రకారుడుగా రాణిస్తున్న సాజిత్‌కు జాతీయ స్థాయి అవార్డును శనివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఫౌండర్ పొరిపల్లి రవిశ్రీ అందజేశారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.

### కొత్తూరుపల్లిలో ఆదివాసీ మహిళా హత్య

**జన్నారం, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం దేవుని గూడా పంచాయతీ పరిధిలోగల కొత్తూరు పల్లెలో ఆదివారం ఉదయం మడావి కౌసల్య (50) అనే ఆదివాసి మహిళ హత్యకు గురైంది. హత్య జరిగినట్లు తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన వద్దకు తండోపతండాలుగా తరలి వెళ్లారు. మృతురాలు మడావి కౌసల్య అక్క కుమారుడైన ఇదే గ్రామానికి చెందిన కుర్సెంగ కృష్ణ ఇతరులకు అనుమానం రాకుండా గ్రామ సమీపంలో గల వ్యవసాయ భావి వద్ద మాటువేసి తెల్లవారుజామున పంట పొలానికి నీరు పెట్టడానికి వెళ్లిన కౌసల్యను అతి కిరాతకంగా గొడ్డలితో మెడ పై నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. గత కొన్ని రోజులుగా వారిద్దరి మధ్య ఉన్న భూతగాదాలతోనే హత్య చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మహిళ హత్య మండలంలో కలకలం రేపింది. సంఘటన స్థలానికి లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్, స్థానిక ఎస్సై గుండేటి రాజ వర్ధన్‌లు చేరుకున్నారు. హత్యకు గల కారణాలను గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మృతురాలి దత్తపుత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్సెట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.

### నేడు సీతక్క పర్యటన.

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్ :** నేడు 13వ తేదీన రాష్ట్ర గ్రామీణ నీటి సరఫరా,పంచాయితీ రాజ్,మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లాలో ఈనెల 13న రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆర్చ్ కొరకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ,ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ గ్రామంలో బాల సదన్, వాంకిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల నుండి జూనియర్ కళాశాలకు అప్గ్రేడ్ చేసేందుకు శంకుస్థాపన, ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ఆవిష్కరణ, జనకాపూర్ లోని సబ్ జైల్ జంక్షన్‌లో రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.